బ్రాహ్మణ అపర కర్మల భవన సముదాయం ఏర్పాటు

బ్రాహ్మణ అపర కర్మల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ, జూలై 21: బ్రాహ్మణ అపర కర్మల భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సంఘసేవకుడు మోహన్‌రావు, అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక ప్రభందక సమితి ఆధ్వర్యంలో భవనాన్ని ఆదివారం హర్రాస్‌పెంటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రభందక కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండ సూరి, రాజ్‌కుమార్ విగ్, సాయిగిరిధర్, వీరస్వామి, విజయ్‌కుమార్, అనిల్, సత్యనారాయణ, డాక్టర్ దనుంజయ, బి.కృష్ణా గౌడ్, పాల్గొన్నారు.

బర్కత్‌పుర డిపో మేనేజర్‌గా మంజుల

కాచిగూడ, జూలై 21: ఆర్టీసీ ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడమే లక్ష్యంగా పని చేస్తానని బర్కత్‌పుర నూతన ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్. మంజుల అన్నారు. గద్వాల్ ఆర్టీసీ డిపోలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మంజులను బర్కత్‌పుర ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నియామిస్తూ ఆర్టీసీ ఉన్నాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ప్రయాణికులకు సమస్యలు, సందేహాలుంటే 9000406069లో తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

సినారె సాహిత్య పురస్కారానికి యాకూబ్ ఎంపిక

తెలుగు యూనివర్సిటీ, జూలై 21 : తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రతి ఏటా ప్రదానం చేసే డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కారానికి ప్రముఖ కవి డాక్టర్ యాకూబ్‌ను ఎంపిక చేసినట్లు పరిషత్తు అధ్యక్షుడడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. సినారె 93వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 27న అబిడ్స్ తిలక్‌రోడ్డులో గల తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో యాకూబ్‌కు పురస్కారం కింద రూ. 25వేల నగదు, జ్ఞాపిక. శాలువాతో సత్కరించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి, ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి, శాసన మండలి సభ్యుడు గోరటి వెంకన్న, డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి తదితరులు పాల్గొంటారని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య పేర్కొన్నారు.



బాగ్‌అంబర్‌పేట సాయిబాబాఆలయంలో సతీసమేతంగా పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

విద్యానగర్‌లోని బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బాగ్‌అంబర్‌పేట సాయిబాబా దేవాలయంలో పూజలు చేసిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

గురుపౌర్ణమి వేడుకలు

అంబర్‌పేట, జూలై 21 : గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా జరిగాయి. బాగ్‌అంబర్‌పేట శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్‌లో ఆదివారం గురు పౌర్ణమి మహోత్సవాన్ని నిర్వహించారు. నల్లకుంట శంకరమఠంలో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు, కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌లు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఎమ్మెల్యేను సత్కరించారు. పటేల్‌నగర్‌లో అన్నదానం చేశారు. మల్లికార్జుననగర్‌లో బి.నగేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

చిక్కడపల్లి : బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురిపౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షుడు పెద్దళ్లో గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మారాజ్‌గౌడ్ పర్యవేక్షణలో పూజ జరిగాయి. ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ ఆలయ కమిటీ సభ్యుడు రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలు..

అంబర్‌పేట : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలను పురస్కరించుకొని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, బాగ్‌అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డిలు ఎమ్మె ల్యే టి.పద్మారావుగౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘటాల ఊరేగింపు.. కార్వాన్ : ఆషాఢ బోనాలలో భాగంగా కార్వాన్ దర్బార్‌మైసమ్మ ఆలయం లో అమ్మవారి ఘటాలకు పూజలు ప్రారంభమయ్యా యి. ఆలయ పూజారి ము ల్లె భిక్షపతి నివాసం నుంచి అమ్మవారి ఘటం ఊరేగింపు ప్రారంభమైంది. అనంతరం దర్బార్ మైసమ్మ ఆలయానికి అమ్మవారి ఘటాన్ని తీసుకువచ్చి పూజలు నిర్వహించి ఊరేసికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

ఎమ్మెల్యే టి.పద్మారావును కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి

మెహిదీపట్నం : లష్కర్ బోనాల సందర్భంగా గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఆలయ కమిటీ చైర్మన్ కాంతతా అర్వింద్ మహేశ్‌కుమార్‌తోపాటు కార్తిక్, జగదీశ్‌యాదవ్, రేణుకా, శోభా పాండే, నరేందర్‌రెడ్డి, రాకేశ్, నరేశ్, అనీల్, శ్రీకాంత్, సూరి పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ ప్రతినిధులు

పూజల్లో పాల్గొన్న టి. జీవన్ సింగ్ తదితరులు

లోయర్‌ట్యాంక్‌బండ్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

మల్లికార్జుననగర్‌లో గల సాయిబాబాను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ పద్మావతి



పూజల్లో పాల్గొన్న కార్పొరటర్ బి.పద్మావెంకటరెడ్డి

గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన గురువులకు పురస్కారాలను అందజేసి సత్కరించారు. నిర్వాహకులు రంజిత్, బూర్గుల మధుసూదన్, శ్రీనివాస్, బిక్కు నాథ్, కృష్ణవేణి, కె, భాస్కర్‌గుప్త పాల్గొన్నారు. – తెలుగు యూనివర్సిటీ

వచ్చే ఆదివారం నిర్వహించే బోనాల జాతర కు ఆదివారం పాతనగరంలో అంకురార్పణ జరిగింది. శాలిబండలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయం నుంచి పాతనగర వ్యాప్తంగా ప్రధాన ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవారికి నివేదన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాల నిర్వాహకులు కాశీవిశ్వనాథ ఆలయం నుంచి అమ్మ వారి ఘటాలను ఊరే గింపుగా తీసుకు వెళ్లి ప్రధాన ఆలయాల్లో ప్రతిష్ఠించారు. – చార్మినార్, జూలై 21

గురు పౌర్ణమి సందర్భంగా ముషీరాబాద్ గౌరీ శంకర్ ఆలయ కమిటీ చైర్మన్ పి.శ్రీధర్ చారి ఆధ్వర్యంలో సాయిబాబా విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల హరి బాబు యాదవ్, భోలక్‌పూర్, గాంధీనగర్ డివిజన్ల అధ్యక్షుడు వై.శ్రీనివాస్, రాకేశ్‌కుమార్, శివాముదిరాజ్, సంగిశెట్టి రాజ్‌కుమార్ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జూలై 21

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కార్వాన్ నియోజకవర్గంలోని పలువురికీ రూ. 28.44 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం, జూలై 21

స్పెషల్ రైల్లో దొంగతనం

కాచిగూడ,జూలై 21: స్పెషల్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. మాదాపూర్ ప్రాంతానికి చెందిన రాజేశ్వర్‌రావు భార్య బి.పద్మ తిరుపతి-కాచిగూడ స్పెషల్ రైల్లో ఏ-1 కోచ్‌లో కాచిగూడకు వస్తుండగా మహాబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు పద్మ బ్యాగులో ఉన్న 40 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.5 వేలను తీసుకొని పారిపోయారు. ఆదివారం కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో పద్మ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

చిక్కడపల్లి, జూలై 21: స్వామి వివేకానంద ఆశయాలతో సేవా కార్యక్రమాలు న్విహించడం అభినందనీయమని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని వివేకానంద కేంద్రం కన్యాకుమారి(అధ్యాత్మిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్యశాలను కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సేవాకార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. కేంద్రం నిర్వాహకులు కోవెల శ్రీనివాస రంగచార్యులు, వ్యాపారవేత్త గందె సుధాకర్, యూనియన్ బ్యాంక్ చిక్కడపల్లి చీఫ్‌మేనేజర్ ఎల్.లోకేశ్, ఎ.రామలింగేశ్వర రావు, ప్రముఖ హోమియో వైద్యుడు ఆర్.వి.కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కలం యోధుడు నిర్మలానంద

చిక్కడపల్లి, జూలై 21 : సాహిత్యోద్యమంలో విరామం ఎరుగక శ్రమించిన కలం యోధుడు నిర్మలానంద అని పలువురువక్తలు అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జన సాహితీ జంట నగరాల శాఖ ఆధ్వర్యంలో జన సాహితీ రాష్ట్ర నాయకుడు నిర్మలానంద 60వ వర్ధంతి సందర్భంగా నేటి సామాజిక సాంస్కృతిక పరిస్థితులు – సా హితీ సంస్కృతికోద్యమ కర్తవ్యాలు అంశంపై సభను నిర్వహించారు. ఈ సభలో రచయిత్రి శీల సుభ్రదాదేవి, నాలేశ్వరం శంకరం, జన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ్, స్త్రీ సంఘటన ఎడిటర్ ఎం. లక్ష్మి హాజరై మాట్లాడారు. నేడున్న పరిస్థితుల్లో అణిచివేతలకు దురాగాతాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలన్న చైతన్యాన్ని వివిధ కళారూపాల ద్వారా ప్రజలకు అందించాల్సి ఉందని అన్నారు. నిర్వాహక సంస్థ కార్యదర్శి భట్ట లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రామ్మోహన్ పాల్గొన్నారు.

మాసబ్‌ట్యాంక్‌లోని డీఎస్ఎస్ భవన్‌లో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది బోనాలు ఎత్తుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం అమ్మవారికి సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాలలో సమీరా తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, జూలై21

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

రాబోయే తరాలకు పచ్చదనాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అఖిల భారత సేవా ప్రముఖ్ సుహాస్‌రావు విజ్ఞప్తి చేశారు. హరితహారంలో భాగంగా నింబోలిఅడ్డా సరస్వతి శిశుమందిర్‌లో జీ హరేమత్, డీఆర్ఎస్ నరేంద్రతో కలిసి మొక్కలను నాటారు. హనుమంతరావు, రమేశ్ మంజునాథ్, సురేశ్ మంజునాథ్, కేసరి నర్సింగ్‌రావు, రవీందర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, రవి, స్రవంతి పాల్గొన్నారు. – కాచిగూడ, జూలై 21

కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారి ఘటం ఊరేగింపునకు టప్పామైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన సచిన్ కామ్లేకర్, రాజేశ్‌యాదవ్ తదితరులు. – కార్వాన్, జూలై 21

శాంతినగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారి ఘటం ఊరేగింపు ఆదివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరయ్యారు. నిర్వాహకులు కత్తుల సుదర్శన్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట

గోవుల సంరక్షణకు కృషి చేయాలి : ఎమ్మెల్యే రాజాసింగ్



హైదరాబాద్ వ్యాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని రహీంపుర దత్తాత్రేయ మందిరం బాబా గోవింద్‌దాస్ మఠంలో ఏర్పాటు చేసిన గోశాలను ఎమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు నరేశ్‌గుప్తా మాడిశెట్టి, ప్రధాన కార్యదర్శి నాగార్జున, కోశాధికారి ఉదయ్‌భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, గుండ సురేశ్‌గుప్త పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

ఉస్మానియాలో కూలిన పైకప్పు సీలింగ్

ఉస్మానియా దవాఖాన ప్రాంగణంలోని ఓపీ భవనంలో రోగుల పేర్లు నమోదు కేంద్రం వద్ద శనివారం రాత్రి పైకప్పు సీలింగ్ కూలడంతో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటపై దవాఖాన ఉన్నతాధికారులు ఆదివారం ఉదయం చర్యలు చేపట్టారు. – సుల్తాన్‌బజార్

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారిని ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రాకేశ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జూలై 21

మందుబాబులపై కేసులు నమోదు

కాచిగూడ,జూలై 21: మందుబాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి బర్కత్‌పుర ఆంధ్రయువతి మండలి సమీపంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఇందులో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాగుడుకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, కుటుంబ సభ్యులను దృష్టిలోపెట్టుకొని వాహనాలను నడపాలని సూచించారు.

విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 21: విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. విద్యతోనే మార్పు సాధ్యమన్నారు. విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్ సంయుక్త ఆధ్వర్యంలో 'విద్య, వైద్య రంగాలు – సవాళ్లు'అనే అంశంపై ఒకరోజు సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆకునూరి మురళి హాజరై మాట్లాడుతూ మనదేశంలో ప్రైమరీ పాఠశాలలపై ఇప్పటికీ ప్రభుత్వాలు, ప్రజలకు ఒక స్పష్టత లేదన్నారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచి శాస్త్రీయ ఆలోచనను పెంపొందించేలా పాఠ్యాంశాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. దీనికోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.యూనివర్సిటీ స్థాయిలో పని చేస్తున్న ప్రొఫెసర్లు సైతం అశాస్త్రీయ పద్ధతులను పాటించడమేంటని ప్రశ్నించారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ సమాజంలో పేదలకు సరైన న్యాయం అందడం లేదన్నారు. చట్టం ఒకటే అయినా అది అందరికీ సమానంగా అందడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు డాక్టర్ కోయ వెంకటేశ్వర్‌రావు, శ్రీనాథ్, వెంకటరమణారెడ్డి, జితేందర్, చెలిమెల రాజేశ్వరరావు, ప్రొఫెసర్ బీఎన్‌రెడ్డి, డాక్టర్ రమాదేవి, లింగస్వామి, రవీంద్రబాబు, భీమేశ్వర్, ఏఎంఎస్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. రజిని, ప్రిన్సిపాల్ డాక్టర్ ఝాన్సీరాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మురళి

తడిసి ముద్దైన నగరం

చార్మినార్, జూలై 21 : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్ర మంతా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న ముసురుతో నగరం తడిసి ముద్దైంది. ఆదివారం ఉదయం నుంచి ఎడతెరిపి నివ్వక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిరు వ్యాపారులు వ్యాపారాలు కొనసాగక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరో రెండు రోజుల పాటు ఆవర్తనం కొనసాగనున్న నేపథ్యంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాలు కురిసే సమయంలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని విద్యుత్ అధికారులు హెచ్చరిస్తున్నారు.